
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకే ఇప్పుడు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష పెద్ద సవాల్‌గా మారింది. తాము బోధించే సబ్జెక్టులతో సంబంధం లేని అంశాలపై ప్రశ్నలు రావడంతో ఏళ్ల తరబడి అనుభవం ఉన్న టీచర్లు అర్హత సాధించలేకపోతున్నారు.రెండేళ్లలోపు టెట్ తప్పనిసరిగా అర్హత సాధించాలని గతేడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరిచడంతో టెట్ పరీక్ష రాయాలంటేనే టీచర్లు తలలు పట్టుకుంటున్నారు. పరీక్ష విధానం, సిలబస్‌లో మార్పులు చేసి, బోధించే సబ్జెక్టుకు సంబంధించి ప్రశ్నలు అడగాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. దశాబ్దాల క్రితం బీఈడీ పూర్తి చేసిన తమను సంబంధం లేని సిలబస్ నుంచి ప్రశ్నలు అడగడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు.చెప్పేదొకటి.. రాసేది మరొకటి..టెట్ పేపర్-1, పేపర్-2 రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ 1 ఎస్జీటీ (సెకండరీగ్రేడ్ టీచర్)లకు ఉంటుంది. వీరందరూ ఒకే పేపర్ రాస్తారు. వీరికి 3 వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ విభాగం లో ప్రశ్నలు ఉంటాయి. అలాగే డీఎడ్‌లో నేర్చుకున్న సైకాలజీ, మెథడాలజీ ప్రశ్నలు ఉంటాయి. వీటితో పాటు విద్యాకమిటీలు, విద్యాహక్కు చట్టం, మూల్యాంకనంపై ప్రశ్నలు ఉంటాయి.

2లో



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 586 మంది పట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రోడ్డు భద్రతను పటిష్టం చేయడమే లక్ష్యంగా హైదరాబాద్ నగరంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారిపై సిటీ ట్రాఫిక్ పోలీసులు కఠినచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జూలై 17,18 తేదీలలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 586 మంది వాహనదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడినవారిలో 439 మంది ద్విచక్రవాహనదారులు, 45 మంది ఆటోరిక్షాలు, 97 మంది కార్లు, ఇతర భారీ వాహనాలు నడుపుతున్నవారు ఐదుగురు ఉన్నారని తెలిపారు. అలాగే సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జీ. నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 237 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. 205 మంది ద్విచక్ర వాహనదారులు, 04 ఆటోలు, 28 కార్ల యజమానులపై కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు.

2లో



# బహదూర్‌గూడ రైతులకు అండగా బీజేపీ

కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ధ్వజం

# బహదూర్‌గూడ రైతులకు అండగా బీజేపీ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో బుల్లెట్ ట్రైన్ టర్మినల్ పేరుతో రైతుల భూములను బలవంతంగా లాక్కోవడాన్ని నిరసిస్తూ సాగుతున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. భూములు కోల్పోతున్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బహదూర్‌గూడ గ్రామాన్ని సందర్శించి ధర్నాలో పాల్గొన్నారు. వారికి తోడుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, పలువురు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందలాది మంది రైతుల జీవనాధారమైన దాదాపు 650 ఎకరాల భూమిని తగిన న్యాయం చేయకుండా లాక్కోవాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో భూమి పట్టాలు ఇస్తామని నమ్మించి, ఇప్పుడు దౌర్జన్యంగా భూములను స్వాధీనం చేసుకుంటుంటే స్థానిక శాసనసభ్యుడు ఎక్కడికి పోయారని వారు నిలదీశారు. పేద ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు తగిన న్యాయం జరిగే వరకు వదిలే పరిస్థితి లేదు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఎంత దూరమైనా వెళ్తాం, పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాంన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారు నష్టపోకుండా ఉండేందుకు వారి సూచనలు, సలహాలను నేతలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని బీజేపీ నాయకులు గ్రామస్తులకు ఘనంగా హామీ ఇచ్చారు.



## బహదూర్‌గూడ రైతులకు అన్యాయం జరగనివ్వం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలం బహదూర్‌గూడ భూముల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బహదూర్‌గూడ రైతులకు ప్రభుత్వం తరఫున ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బహదూర్‌గూడ రెవెన్యూ పరిధిలో మొత్తం 1,300 ఎకరాల భూమి ఉందని ఎమ్మెల్యే వివరించారు. అందులో సుమారు 600 ఎకరాలకు సంబంధించి రైతులకు ఇప్పటికే పట్టా పాసు పుస్తకాలు అందజేశామని, మిగిలిన భూములు కోల్పోతున్న రైతులకు ఒక్కొక్కరికి 500 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని గతంలోనే రైతులతో సమావేశమై తెలియజేశామని ఆయన గుర్తుచేశారు. రైతులతో సామరస్యంగా చర్చిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతిపక్షాలు రాజకీయ స్వార్థం కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయించడం, పోలీసులపై తిరగబడేలా ప్రేరేపించడం సరైన విధానం కాదని మండిపడ్డారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయడం మానుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారు. కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు ఎవరికీ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు, అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం బహదూర్‌గూడ భూముల వివాదంపై ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జలమండలిలో మురుగు పనులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డ్రైనేజీలు, మ్యాన్ హోళ్ల నుంచి మురుగును తొలగించే కార్మికులకు 'యాప్'సోపాలు తప్పటం లేదు. మురుగు తొలగింపు పనుల వివరాలు, పనివేళలు, పని ప్రదేశానికి సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేయడానికి జలమండలి డీసిల్టింగ్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌లో నమోదు చేయడం ద్వారా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు సకాలంలో పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యాయో లేదో చూడటం సులభం అవుతుందనేది జలమండలి ఉన్నతాధికారుల ఆలోచన. ఈ విధానాన్ని ఈ యేడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. జూన్ నుంచి యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేశారు. అయితే.. క్షేత్రస్థాయిలో జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగు తొలగించే కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు జరిగే ప్రదేశంలో జలమండలి సూపర్‌వైజర్ లేదా వర్క్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్ అందుబాటులో ఉండి వివరాలన్నీ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ జలమండలి సిబ్బంది పని ప్రదేశానికి రాకుండానే మురుగు పనులు చేసే జెట్టింగ్ మిషన్ డ్రైవర్, హెల్పర్లనే వివరాలు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశిస్తున్నట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులకు మాత్రం ఎలాంటి నిఘా లేకుండా.. మురుగు పనులు చేసే తమను యాప్ పేరిట ఇబ్బందులు పెడుతున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. మురుగు తీసే కార్మికులంటేనే దాదాపుగా చదువురాని వారుంటారు. ఎంతోకొంత చదువు ఉన్నవాళ్లు ఆ పనికే రావడం లేదు. అలాంటి పరిస్థితుల్లో కార్మికులనే యాప్‌లో వివరాలు నమోదు చేసి, ఫొటోలు అప్‌లోడ్ చేయమంటుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా యాప్ నిర్వహణ పూర్తిగా పని దక్కించుకున్న గుత్తేదారులే చేయాలనే నిబంధన కూడా పెట్టినట్లు తెలుస్తున్నది. లేదంటే బిల్లుల్లో కోతలు విధిస్తామని చెప్తున్నట్లు సమాచారం.

### ఏపీకే ఫైల్స్‌తో యాప్ ఇన్‌స్టాలేషన్..

మురుగు పనుల వివరాలను నమోదు చేసేందుకు జలమండలి రూపొందించిన యాప్‌ను ఏపీకే ఫైల్ రూపంలో సంబంధిత సిబ్బంది, గుత్తేదారులు, కార్మికులకు పంపిస్తున్నారు. ఆ ఫైల్‌లోని లింక్‌ను ఓపెన్ చేస్తే యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. ఏపీకే ఫైల్స్ రూపంలో ఎలాంటి డేటా, యాప్‌లు, ఆన్‌లైన్ సమాచారం పంచుకోవద్దని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయి. కానీ జలమండలి వినియోగించే యాప్ ఏపీకే ఫైల్ రూపంలో ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దీనివల్ల సైబర్ అక్రమాలు జరిగే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే జలమండలి పరిధిలో పనిచేసే ట్యాంకర్లు, జెట్టింగ్ మిషన్లు, సిల్ట్ వాహనాలకు ఏవీటీఎస్ (ఆటోమెటిక్ వెహికిల్ ట్రాకర్ సిస్టం) ఉన్నది. దీని ద్వారా సంబంధిత వాహనం పనిప్రదేశానికి వెళ్లిందా? ఎంత సమయం పనిచేసింది అనే సమాచారం తెలుసుకోవచ్చు. కానీ తాజాగా తీసుకొచ్చిన యాప్ ద్వారా సమస్య పరిష్కారమైన ఫొటోలు కూడా పొందటం ద్వారా కచ్చితత్వాన్ని పొందవచ్చని ఉన్నతాధికారులు భావన.

### సిబ్బంది కొరతా కారణమే..!

మరోవైపు సూపర్‌వైజర్లు లేదా వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు రిటైర్ అవుతుండటం.. వారి స్థానంలో కొత్తవారిని తీసుకోకపోవడంతో సిబ్బంది కొరత ఏర్పడుతున్నది. అది కూడా పని ప్రదేశంలో అందుబాటులో లేకపోవడానికి కారణం అవుతున్నది. మరోవైపు ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా.. పని ప్రదేశానికి వెళ్లకుండా జెట్టింగ్ మిషన్ డ్రైవర్లు, హెల్పర్లనే యాప్‌లో నమోదు చేయమని చాలా ప్రాంతాల్లోని సిబ్బంది చెప్తుండటంతో ఇబ్బందులకు కారణం అవుతున్నది. దీనిపై జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్‌ను వివరణ కోరగా.. పని ప్రదేశంలో తమ సిబ్బంది తప్పనిసరిగా ఉంటారని తెలిపారు. ఒకవేళ లేనిపక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి యాప్ నిర్వహణ సూపర్‌వైజర్లు, లైన్‌మెన్లే చూసుకోవాలని ఆదేశిస్తామన్నారు. ఏపీకే ఫైల్ విషయంలో కూడా



## ఓల్డ్ ఎంఐజి కాలనీలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం ప్రారంభం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 19:** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలోని బీ పార్క్ ప్రాంగణంలో బిహెచ్‌ఈఎల్ ఎంఐజి హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో యశోదా హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని భారతి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో యశోదా హాస్పిటల్‌కు చెందిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. కీర్తి, డా. నిఖిల్ కాలనీ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతంలోనే ఉచితంగా అందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఎంఐజి కాలనీ అధ్యక్షుడు రాజు, డైరెక్టర్ రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాణి యాదవ్, సంపత్ గౌడ్, రాకేష్, అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల మండల కమిటీ ఎన్నిక

**ఉప సర్పంచ్ ల మండల అధ్యక్షుడుగా బండమీది కిరణ్**

**ప్రధాన కార్యదర్శిగా సభావత్ రాజేందర్ నాయక్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డా "సుర్కంటి శ్రీధర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల కమిటీ నియమించడం జరిగింది, మండల అధ్యక్షుడిగా బండమీది కిరణ్, ప్రధాన కార్యదర్శిగా సభావత్ రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా కరంటోతు శ్రీను, వాంకుడోత్ రాజు, ఎర్ర సుశీల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరుగు సైదులు, కరెంటోతు రాజు, కార్యదర్శిగా కరెంటూత్ సుజాత, మల్లెపల్లి నిర్మల, వాంకుడోత్ నాకి, అధికార ప్రతినిధిగా కేతావత్ గోవర్ధన్, సహాయ కార్యదర్శిగా రావుల ప్రశాంత్, కోర్ర కవితా దశరథ, కేలోతు కృష్ణప్రియ రమేష్, గౌరవ సలహాదారులుగా పల్లె మల్లారెడ్డి, కోర్ర రాజు, లింగంపల్లి పుష్పలత నియామకం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు ఎలిజాల శ్రీను పోట్ట నరసింహ, కట్కూరి భాస్కర్, ముక్కెర్ల కవితా స్వామి, తదితరులు పాల్గొన్నారు..



# బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని

**నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించి, ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**



**భువనగిరి, జూలై 19(క్రైమ్ మిర్రర్):** బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టులోనీ నీటిని పరిశీలన చేసిన అనంతరం ప్రాజెక్టు కట్టపైన ఉన్న గేట్ల దగ్గర నీటిని విడుదల చేయాలని " ధర్నా " కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జహంగీర్ మాట్లాడుతూ జిల్లా అత్యంత కీలకంగా రైతాంగానికి ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రాజెక్టులో నిలువ ఉన్న 0.6 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయడం వల్ల జిల్లా పరిధిలోని ఐదారు మండలాల్లోని చెరువులు నింపితే రైతాంగానికి ఈ వర్షా బావ పరిస్థితులలో సాగుకు ప్రధానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి బోర్లలో, బావుల్లో కూడా నీళ్లు వస్తాయని దీనివల్ల సాగు, త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్న వాటిని విడుదల చేసి రైతాంగానికి అందించడం స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండే బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో, నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులలో నార్లు పోసి నీళ్లు లేక ఎదురుచూస్తున్న రైతాంగానికి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి అందించడంలో కూడా సవితి తల్లి ప్రేమ ప్రభుత్వము చూపిస్తుందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి నీటిని విడుదల చేయాలని లేకపోతే రైతులను, ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని జహంగీర్ హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , భువనగిరి మండల పార్టీ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్య , భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య , మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య , కళ్లెం లక్ష్మి నరసయ్య, టౌన్ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్ , మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ యండి బాబు, బస్వాపురం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య , శాఖ సహాయ కార్యదర్శి రాసాల దెవెందర్, నమాత్ పల్లి శాఖ కార్యదర్శి జిట్ట అంజిరెడ్డి , సీపీఎం సభ్యులు, రైతులు బండి శ్రీను, తెల్జూరి మాణిక్యం, గోదల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా బద్దుల మురళి యాదవ్ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన గ్రామ నూతన గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బద్దుల మురళియాదవ్ ఉపాధ్యాక్షులు ఎర్రోళ్ళ లిశీగస్వామి,గుండమల్ల మల్లేష్,ప్రధాన కార్యదర్మి చిలులేరు రమేష్ సహాయ కార్యదర్శిలు ఉప్పరిగోని చిన్నయాదయ్య, రేవనపల్లి గోపాల్,వనమోని వెంకటేశం. కోశాధికారి రాసమల్ల సంపత్ కుమార్. ప్రచార కార్యదర్శి కర్నాటి నవిన్.ఆర్గనైజింగ్ డైరెక్టర్లు గుత్తా శేఖర్ రెడ్డి, బోయిని యాదయ్య. కార్యవర్గ సభ్యులు ఎండి. హర్షద్, నేనావత్ లక్ష్మణ్, కొంశెట్టి ప్రవీణ్, గార్లపాటి వెంకటేశం గుప్తా, పెద్దగోని వెంకటయ్య,ఎండీ అబ్దుల్, బాకారం గణేష్ సాగర్, వలిగొండ మాధవులు లను ఎన్నుకున్నారు. అనంతరం ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పార్టీకి సేవలందించినటు వంటి నారాయణపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి నీ శాలువాతో సన్మానించారు మరియు నూతనంగా ఎన్నికైనటువంటి నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిని కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల క్రిష్ణ, పద్మశాలి సహకార సంఘం చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్ నేత, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి నయీం షరీఫ్, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎండి అలీమా యూసఫ్ ఖాన్, నీళ్ల అనిత శంకర్, చిలువేరు రమాదేవి శంకర్, బలుగూరి శివసాగర్, పట్నం బాలకృష్ణ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, భూపని బలరాం, రత్తిపల్లీ యాదయ్య కడారి శంకరయ్య యాదవ్, జక్కలి యాదయ్య యాదవ్, బోయ శంకరయ్య,గునిగంటి రాజు గౌడ్, మరగోని శంకర్ గౌడ్,చిలువేరు వెంకటేష్, నరసింహ, ఆంజనేయులు,యాస లింగా రెడ్డి గట్టు గోపాల్, నేనావత్ జలంధర్ నాయక్,పెద్దగోని విష్ణు, భూషణ్. విలేకర్ సింగం కృష్ణ ,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, చిలువేరు లింగస్వామి, సికిలమెట్ల సాయి, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్, ఈసం శివ. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లెర్ల చేనేత సహకార సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పొడుగు వెంకటేశంకి పాలకవర్గం సభ్యులకు సన్మానం

**సన్మానించిన గ్రామ సర్పంచు తండ మంజుల నర్సింహ గౌడ్,**

**పిఏసీఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా,**

**చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఏలూరి సుదర్శన్**



**ఆత్మకూరు(ఎం),జూలై19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘ భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పొడుగు వెంకటేశంని,పాలక వర్గ సభ్యులను గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ , పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘం అభివృద్ధికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు . అనంతరం చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ ని , పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా ని , చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ ని , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ ని , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ ని , ఏలే నిర్మలని , గుర్రం మల్లేషంని , ఏలూరి చంద్రకళ ని శాలువతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేష్ , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేషం , వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు ,రాపోలు శ్వేత వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు భారీ షాక్

**ఆలేరులో నియోజకవర్గం నుండి టీఆర్పీలోకి భారీ చేరికలు**

**బీసీల రాజ్యాధికారమే లక్ష్యం**

**ప్రజల విశ్వాసమే టీఆర్పీ బలం**

**పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**ఆత్మకూరు(ఎం),జూలై19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తమ పార్టీలకు రాజీనామా చేసి టీఆర్పీలో చేరారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొమ్మల రామారం మండల అధ్యక్షులు శ్రీనాథ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోజన్ నాయక్,ఆలేరు మండల అధ్యక్షులు చింతపండు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని విమర్శించారు. బీసీలకు రాజకీయ,ఆర్థిక,సామాజిక, రాజ్యాధికారం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీసీల హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, సామాజిక న్యాయం కోసం టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోరుకునే ప్రజలు టీఆర్పీ వైపు అడుగులు వేస్తున్నారని, గ్రామం గ్రామాన పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలే నిదర్శనమని మల్లన్న పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీఆర్పీ ఎదుగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ చేరికలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వంశీ నాయక్, సందీప్, బాల నరసింహ, తోట వెంకటేష్, నందు, నితిన్, శ్రీధర్, లోజన్, భాను చందర్, శ్రీకాంత్ చారి, ధారా సింగ్, కోటేశ్, వెంకటేష్, రవి, గుడెపు శ్రీనివాస్, ఎర్ర కృష్ణ, గడిపే పరశురాములు, సుక్క స్వామి, కందుల రాజు,తదితరులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.

# మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



**ఆత్మకూరు(ఎం),జూలై19/క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి వారికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. శనివారం నాడు(తేదీ:18/07/2026 రోజున)జగదీష్ రెడ్డి అందుబాటులో లేనందున, ఆదివారం రోజు హైదరాబాద్‌లోని వారి నివాసంలో గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కలిశారు,ఈ సందర్భంగా వేదపండితులు జగదీష్ రెడ్డికి వేదాశీర్వచనం చేశారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రసాదాన్ని,శేషవస్త్రాన్ని జగదీష్ రెడ్డికి సునిత మహేందర్ రెడ్డి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, శరాశి రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.




# అల్లందేవిచెర్వు గ్రామంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని ఎస్సై కి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో కొందరు వ్యక్తులు వాట్సాప్ గ్రూపుల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని పేర్కొంటూ అఖిలపక్ష నాయకులు నారాయణపురం మండల ఎస్ఐకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ , ఫిర్యాదుపై విచారణ జరిపి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లందేవిచెర్వు గ్రామ అఖిలపక్ష నాయకులు సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సుర్వి నర్సింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్క శేఖర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల రాజేష్, నాయకులు సుర్వి హనుమంతు, లింగస్వామి శ్రీకాంత్, లింగస్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షుడిగా కొల్లూరు నవీన్ నియామకం

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లోని బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ చేతుల మీదుగా బీసీ విద్యార్థి సంఘం సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షుడిగా కొల్లూరు నవీన్‌కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంఘాన్ని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసేలా పనిచేయాలని సూచించారు.ఈ నియామకానికి సహకరించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ కి కొల్లూరు నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీసీ విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం ఐటి రాష్ట్ర కన్వీనర్ అనబోయిన సూర్య తేజ ర్యకర్తలు పాల్గొని కొల్లూరు నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# రక్తసంబంధం

**ఆత్మకూరు(ఎం),జూలై19/క్రైమ్ మిర్రర్:** రక్తసంబంధం నిజమైన తోడు: ప్రపంచంలో ఎన్ని సంబంధాలు ఉన్నా, మనం పుట్టుకతోనే పొందే పవిత్రమైన బంధం రక్తసంబంధం. కష్టాల్లో ఉన్నప్పుడు అందరికంటే ముందుగా స్పందించేది మన సొంత రక్తం పంచుకు పుట్టినవారే. కల్మషం లేని ప్రేమ: ఎన్ని గొడవలు జరిగినా, ఎంత దూరం ఉన్నా అవసరమైనప్పుడు ఒక్కటిగా నిలబడే శక్తి కేవలం రక్తసంబంధాలకే ఉంటుంది. ఆపదలో అండ: "మన అనుకునేవాడు పక్కన ఉంటే వచ్చే ధైర్యమే వేరు." ఆ ధైర్యాన్ని, భరోసాను ఇచ్చేదే రక్తసంబంధం. సుఖదుఃఖాల భాగస్వామి: మనం సాధించిన విజయాలను చూసి మనకంటే ఎక్కువగా సంతోషించేది, మనం ఓడిపోయినప్పుడు మనల్ని ఓదార్చేది మన కుటుంబమే. మార్చలేని బంధం: స్నేహితులను, పరిచయస్తులను మనం ఎంచుకోవచ్చు. కానీ రక్తసంబంధాలను దేవుడు మనకు బహుమతిగా ఇస్తాడు. కాలం మారినా, పరిస్థితులు మారినా మారనది ఈ ఒక్క బంధం మాత్రమే. ఒక చిన్న మాట: బంధాలు నిలవాలంటే రక్తసంబంధం ఎంత ముఖ్యమో ఒకరినొకరు అర్థం చేసుకోవడం, గౌరవించుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రేమానురాగాలు ఉన్నప్పుడే ఆ రక్తసంబంధానికి సంపూర్ణమైన అందం వస్తుంది.ద

## టీపీఎంఏసీఎస్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వాకిటి నరసింహారెడ్డి




**చౌటుప్పల్, జులై 19, క్రైమ్ మిర్రర్:** రంగారెడ్డి జిల్లా హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని ది అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టీపీఎంఏసీఎస్) ఎన్నికలు సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టులో ఆదివారం జరిగాయి. చౌటుప్పల్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి ఎన్నికల్లో పాల్గొని, తన అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు.

## టీఆర్ఎస్ జెండావిష్కరణ....

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా




తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల చందానగర్ డివిజన్ లోని పీజేఆర్ స్టేడియం వద్ద వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ను ఆదివారం రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్ ఛార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని తెలంగాణ రక్షణ సేన జెండా ను ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ లలో జెండాలు ఎగురవేసి పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. యువకులు, మహిళలు పార్టీ లో చేరడానికి మొగ్గు చూపుతున్నారని, త్వరలోనే మరిన్ని చేరికలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ అస్లాం, విష్ణు చారీ, మురుగేసాన్, దయానంద్ ముదిరాజ్, లక్ష్మి, మాదవి, సందీప్, ప్రవీణ్, శ్రీనివాస్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైరా అగర్వాల్ జన్మదినం సందర్భంగా 200 మంది చిన్నారులకు అల్పాహారం పంపిణీ

**క్రైమ్ మిర్రర్ ఎల్బీనగర్ జులై 19:** కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో అమెరికా నివాసి నైరా అగర్వాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని పేద బాలల ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది చిన్నారులకు ప్రేమతో అల్పాహారం అందజేశారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసి, వారితో కలిసి కేక్ కట్ చేసి నైరా అగర్వాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేద చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవడం నిజమైన పుట్టినరోజు వేడుక అని పేర్కొన్నారు. నైరా అగర్వాల్ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో, సుఖసంతోషాలతో, జీవితంలో మరిన్ని విజయాలను సాధించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల



సేవా సమితి సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్ ఉపాధ్యక్షులు నక్క శంకర్ కు ఘన సన్మానం

**ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ చేతుల మీదుగా సత్కారం పార్టీ బలోపేతమే లక్ష్యమని పిలుపు**

**గుండాల, జూలై 19 (క్రైమ్ మిర్రర్ ):** గుండాల కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపేలా గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన కొడపర్తి భాస్కర్ ఉపాధ్యక్షులు నక్క శంకర్ ల ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ, గ్రామంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎగురవేసే బాధ్యత ఇప్పుడు నూతన నాయకత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలందరినీ కలుపుకొని గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన మొదటి



ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గుండాల కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ విజయానికి కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొడిచేటి వెంకన్న గుండాల మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య పిఏసిఎస్ డైరెక్టర్ దూదిగాని నాగరాజు చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిందం ప్రకాష్ గంగాపురం మాజీ సర్పంచ్ దార సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కుమ్మర సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం

**జిల్లా అధ్యక్షులు సుగురు రాములు**

**జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు**

**పెబ్బేరు మండల అధ్యక్షులు సూర్యవంశం హర్షవర్ధన్**

**వనపర్తి జులై 19 క్రైమ్ మిర్రర్:** నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులకు ఆదివారం పెబ్బేరు కుమ్మర సంఘం కమిటీ హాల్ లో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు సుగురు రాములు ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు, గౌరవ అధ్యక్షులు. సూర్యవంశం వెంకటస్వామి. స్టీరింగ్ కమిటీ సభ్యులు బుద్ధారం నరసింహ. బొడ్డుపల్లి నరసింహ. పెబ్బేరు మండల అధ్యక్షుడు. సూర్యవంశం హర్షవర్ధన్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం నాగన్న. ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి. స్వీట్లు పంచి జిల్లా నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు. సుగురు రాములు. మాట్లాడుతూ. పూర్వకాలం నుంచి చేతి వృత్తిపరంగా బతికే వాళ్ళు ఇప్పుడు కాలానికి అనుగుణంగా మట్టిపాతులను పక్కకు పెట్టి స్టీల్ పాత్రలు సిల్వర్ పాత్రలు వాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి మన కులస్తుల సంఖ్య చూపించి. కార్పొరేషన్ల ద్వారా పూర్వం లాగే మట్టిపాత్రలను తయారు చేసే యంత్రాలను. కులస్తులకు ఇప్పించి కాలానికి అనుగుణంగా మట్టి పాత్రలు తయారుచేసే శిక్షణలు ఇప్పించే మార్గం చేస్తామని మరియు కార్పొరేషన్ల లోన్లు ప్రతి ఒక్కరికి వచ్చేలా సహకరిస్తామని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన



కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. మాట్లాడుతూ. కుమ్మర కులస్తులు ఐక్యతతో పోరాడితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. మనం చేసే కుండా మానవుడు పుట్టినప్పుడు. మాగి ముంత కావాలి. మనిషి చనిపోయినప్పుడు. తలగోరి కొట్టడానికి కుండ



కావాలి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం. పోరాటం చేద్దాం. సామాజిక కార్పోరేషన్లకు మంజూరు చేసే విధంగానే కుమ్మర కులానికి కార్పొరేషన్ చైర్మన్ గా ఏర్పాటు చేసి కుమ్మర్లకు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. వనపర్తి రూరల్ మండల అధ్యక్షుడు శివ. పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు సురేష్ . సుగూరు గ్రామ అధ్యక్షుడు శివ పెబ్బేరు సంఘం ప్రధాన కార్యదర్శి. కె పరుశరాముడు. కె.శ్రీనివాసులు. పామాపురం ఉప సర్పంచ్ శ్రీనివాసులు. కుమ్మర సంఘం నాయకులు. వెంకటస్వామి. నరేందర్. కర్ణ. తేజ. మహేష్. రమేష్. బుచ్చన్న. నాగన్న. యూత్ సంఘం సభ్యులు. ధర్మ తేజ. రవి. రామకృష్ణ. పవన్, శ్రీరాజ్, చింటూ, శేఖర్. బన్నీ. తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం టెట్ గురూ

- బోధించే సబ్జెక్ట్ ఒకటి.. టెట్ సిలబస్ మరొకటి
- పరీక్ష విధానంపై ఉపాధ్యాయుల అభ్యంతరం
- డీఎస్సీ తరహాలోనే నిర్వహించాలని డిమాండ్
- సమీక్షకు కమిటీ వేయాలని విజ్ఞప్తి
- ఈనెల 21న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్




**ఆత్మకూరు(ఎం),జూలై19/క్రైమ్ మిర్రర్:** 150 ప్రశ్నలకుగాను బీసీ అభ్యర్థులకు 75, ఓసీ అభ్యర్థులకు 90, ఎస్సీ ఎస్టీ దివ్యాంగ అభ్యర్థులకు 60 పాస్ మార్కులుగా నిర్దేశించారు. పేపర్-1లో పెద్దగా వివాదాలు ఉండవు. 8వ తరగతిలోపే ప్రశ్నలు సరళి ఉంటుంది.. పైగా సర్వీస్ టీచర్లు తమ బోధనలో అన్ని సబ్జెక్టులు బోధిస్తారు. కానీ వివాదమంతా పేపర్-2లోనే! స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) గణితం టీచర్లకు పేప ర్2లో బయాలజీ సైన్స్ ప్రశ్నలు కూడా ఇస్తారు. అలాగే హైస్కూల్ స్థాయి తెలుగు ఇంగ్లిష్ ప్రశ్నలు అడుగుతారు. దీంతో టీచర్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. వీరికి హైస్కూల్ స్థాయి గణితం ప్రశ్నలు ఇస్తుండడంతో అధిక శాతం ఉపాధ్యాయులు పరీక్షల్లో తప్పుతున్నారు. అంతేకాకుండా తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టుల ప్రశ్నలు కూడా అడుగుతుండటతో ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్లకు కూడా ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్ట్ నుంచి హైస్కూల్ స్థాయి ప్రశ్నలు రావడంతో వీరికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు. సోషల్ నుంచి అడిగే ప్రశ్నలు మాత్రమే వీరికి ఊరటనిస్తున్నాయి. జూన్లో నిర్వహించిన టెట్ పరీక్షకు 23,623 మంది హాజరుకాగా, అందులో కేవలం 8,809 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అదే సమయంలో నిరుద్యోగ అభ్యర్థులు 91,405 మంది పరీక్ష రాయగా 41,735 మంది పాస్ అయ్యారు. భాషా పండితుల పరిస్థితి అగమ్యగోచరం: భాషా పండితులకు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లాంగ్వేజ్ పండిట్ తెలుగు, హిందీ.. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్ బోధించే వారికి తమ సబ్జెక్టుతో సంబంధం లేకుండా పేపర్-2లో గణితం, సోషల్ పరీక్ష రాయాలన్న నిబంధన ఆందోళ నకు గురిచేస్తుంది. తాము బోధించే సబ్జెక్టుల నుంచి గణితం, సైకాలజీ, సైన్స్, సోషల్ కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తున్నారని వాపోతున్నారు. ప్రధాన డిమాండ్లు ఇవీ: డీఎస్సీ తరహాలోనే టెట్ కూడా సబ్జెక్టుల వారీగా నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. తాము బోధించే సబ్జెక్టుల నుంచే అత్యధికంగా ప్రశ్నలు అడగాలని, అర్హత మార్కులు తగ్గించాలని, జాతీయ స్థాయిలో కమిటీ వేసి టెట్లో సంస్కరణలు తీసుకురావాలని కోరుతున్నారు. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తరహాలో భాషా పండితులకు ప్రత్యేకంగా పేపర్-3 తీసుకురావాలనే డిమాండ్ ఉంది. ఈనెల 21న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీచేయనుంది. సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు టెట్ నిర్వహణలో మార్పులు చేయాలని కోరుతున్నారు.టెట్ పరీక్షలను దృష్టిలో పెట్టు కొని నిర్ణీత కాలవ్యవధిలో టీచర్లకు ఆయా సబ్జెక్టుల్లో రిఫ్రెషింగ్ కోర్సులు నిర్వహిస్తే తప్ప ఈ పరిస్థితిలో మార్పు ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రిఫ్రెషింగ్ కోర్సులు టీచర్లకు వారి సబ్జెక్టుల్లో కూడా సానబెట్టినట్లు అవుతుందని అంటున్నారు.



# రంగాపురం గ్రామంలో 98 శాతం సర్ ప్రక్రియ పూర్తి

**పెబ్బేరు జూలై19 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ 98శాతం పూర్తయిందని ఎస్సీ సెల్ మండల నాయకులు, బిఎల్ఏ దారపోగు వెంకటేష్ తెలిపారు.రంగాపురం గ్రామంలో మొత్తం 2800 మంది ఓటర్లు ఉండగా, అందరి వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్ర రెడ్డి సూచన మేరకు ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని బిఎల్ఏ దారపోగు వెంకటేష్ తెలిపారు. రంగాపురం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ 98శాతం పూర్తి చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ), బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ) దారపోగు వెంకటేష్ లను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫోన్ చేసి అభినందించినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదయ్యేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే సర్ ప్రక్రియలో 98శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసుకున్న మొదటి గ్రామంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగామిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు బ్యాగుల పంపిణీ.

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ , మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు గిడుగు రుద్రరాజు గారి చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయం అందించడం ద్వారా మిరియాల ప్రీతమ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు విహెచ్ హనుమంతరావు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ చైర్మన్ జెర్రిపాటి జైపాల్ ,మాజీ కార్పొరేటర్ రఘునాథరెడ్డి మెట్టు కుమార్ యాదవ్ రాగం నాగేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్ని మిరియాల ప్రీతమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .




# వరుణదేవుడి కోసం కప్పకాముడు (కప్పతల్లి)ఆట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు



**ఆత్మకూర్(ఎం),జూలై 19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఆదివారం రోజు వానదేవుని కోసం పూజలు నిర్వహించారు. వానలు 1నెల 18 రోజులు కావస్తున్నప్పటికీ ముఖం చాటేస్తున్నాయి.రోహిణి కార్తె నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో చిరుజల్లులైన కురవకపోవడంతో లింగరాజుపల్లి గ్రామంలో ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మరియు ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామంలో సాంప్రదాయ ఆట కప్పకాముడు (కప్పతల్లి) ఆట ఆడుతూ గ్రామ బొడ్రాయికి గ్రామ దేవతలకు బిందెలతో మహిళలు నీరు నింపి వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవా అంటూ వరుణ దేవుడిని ఆటపాటలతో ఊరు తిరుగుతూ కట్టెకు గొంద్రు కప్ప వేపాకులపై ఉంచి పసుపు కుంకుమ వేసి ఇంటిఇంటికి తిప్పుతూ బిందెల నుండి బాయి దగ్గర నీళ్లు తెచ్చి పోస్తున్నారు.ఇలా చేయడం ద్వారా వర్షం వస్తుందని వారు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు,రైతులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని రక్షించుకుందాం డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

**పాతపల్లిలో ప్రజలకు అవగాహన సదస్సు**

**పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్**

**వనపర్తి జులై 19 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో ఆదివారం డ్రగ్స్ నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి చైతన్య భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం.. గ్రామాన్ని రక్షిద్దాం అంటూ ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని, కుటుంబ సభ్యులు కూడా పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాన్ని డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునికి ఆహ్వానం



**వలిగొండ, జూలై 19(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామిని సంప్రదింపుల సమావేశంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆహ్వానం పంపారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన విధానాలు చర్యలపై సమగ్ర నివేదికను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమంలో వివిధ దశల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులతో కమిటీ సంప్రదింపులు సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా శీలం స్వామిని కమిటీ ఆహ్వానించింది. ఈ ఆహ్వానం వలిగొండ తెలంగాణ ఉద్యమానికి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు.

## దుష్ప్రచారం చేస్తే చట్టమే సమాధానం : సంఘాల సంయుక్త హెచ్చరిక

- సంఘాలను బద్నాం చేసే ప్రయత్నాలపై మండిపాటు
- ఐక్యతకు భంగం కలిగిస్తే ఊరుకోం : బెల్లంపల్లి సురేష్ మాదిగ
- బహుజన ఐక్యతతోనే ముందుకు సాగుతాం : కల్నేని రాములు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ సంఘం, గిరిజన సంఘాల మధ్య విభేదాలు ఉన్నాయంటూ కొందరు కావాలనే కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాయక పోడు సంఘం మండల అధ్యక్షుడు కల్నేని రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం వారు పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ సంఘాన్ని బ్లేమ్ చేయాలనే ఉద్దేశంతో కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గిరిజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘం పరస్పర ఐక్యతతో ముందుకు సాగుతున్నాయని, తమ మధ్య ఎలాంటి విభేదాలు, ఘర్షణలు లేవని స్పష్టం చేశారు. సమాజంలో ఐక్యతను దెబ్బతీయడానికి సంఘాలను విడదీసే కుట్రలు ఎవరైనా చేసినా సహించబోమని హెచ్చరించారు. గిరిజన--బహుజన ఐక్యతే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేయడం, అసత్య ప్రచారం చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించవని కల్నేని రాములు అన్నారు. ఇకపై ఎవరైనా ఎమ్మార్పీఎస్ లేదా సంబంధిత కుల సంఘాలపై నిరాధార విమర్శలు, దుష్ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సురేష్ మాదిగ హెచ్చరించారు. సంఘాల మధ్య ఐక్యతను కాపాడాలని, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రలను ప్రజలు నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

## ఖాకీ అంటే కర్తవ్యమే కాదు..కరుణ కూడా..!!

- 2014 బ్యాచ్ ఎస్సైల మానవీయ నిర్ణయం
- దివంగత వెంకట్ నారాయణ కుటుంబానికి రూ.25 లక్షల సాయం
- టుగెదర్ వి స్టాండ్ కు నిలువెత్తు నిదర్శనం
- కష్టకాలంలో సహచరుడికి అండగా పోలీసులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పోలీసు ఉద్యోగం అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు కష్టకాలంలో సహచరులకు అండగా నిలవడం కూడా తమ బాధ్యతేనని మరోసారి నిరూపించారు 2014 బ్యాచ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సబ్‌ఇన్‌స్పెక్టర్లు. తమ సహచరుడు, స్నేహితుడు, బ్యాచ్‌మేట్ అయిన కీసర పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ వెంకట్ నారాయణ అకాల మరణంతో తీవ్ర విషాదంలో మునిగిపోయిన ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు 2014 ఎస్సై బ్యాచ్ ముందుకొచ్చింది. కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొత్తం రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. వెంకట్ నారాయణ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ 2026 మే 19న తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పోలీసు శాఖతో పాటు 2014 బ్యాచ్ సహచరులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ముఖ్యంగా ఆయనకు ఇద్దరు చిన్నారులు ఉండటంతో వారి భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమైంది. ఈ పరిస్థితిని గుర్తించిన బ్యాచ్‌మేట్స్ తమ వంతు బాధ్యతగా కుటుంబానికి అండగా నిలవాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సొసైటీ ప్రకటించిన వివరాల ప్రకారం, రూ.25 లక్షల సహాయంలో రూ.20 లక్షలను ఇద్దరు పిల్లల పేరుపై ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేయనున్నారు. ఈ నిధి ద్వారా పిల్లల ఉన్నత విద్య, భవిష్యత్ అవసరాలకు ఆర్థిక భరోసా కల్పించాలని నిర్ణయించారు. అలాగే వెంకట్ నారాయణ తల్లిదండ్రులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నారు. ఈ ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం నల్గొండ జిల్లా చిల్కూర్ మండలం బేతవోలు గ్రామంలోని వెంకట్ నారాయణ స్వగృహంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి 2014 బ్యాచ్‌కు చెందిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎస్సైలు, సహచర అధికారులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా 2014 బ్యాచ్ ఏపీ మరియూ టీఎస్ వెల్ఫేర్ సొసైటీ అన్ని బ్యాచ్‌మేట్స్‌ను కార్యక్రమానికి హాజరై దివంగత సహచరుడి కుటుంబానికి ధైర్యం చెప్పాలని విజ్ఞప్తి చేసింది. “టుగెదర్ వి స్టాండ్ … టుగెదర్ వి సపోర్ట్ “ అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సహచరుల మధ్య ఉన్న అనుబంధానికి, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. ఒక సహచరుడు ఈ లోకాన్ని విడిచిపెట్టిన తర్వాత కూడా అతని కుటుంబాన్ని తమ కుటుంబంగా భావించి, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భారీ మొత్తంలో ఆర్థిక సహాయం అందించడం పోలీసు శాఖలోని మానవీయ కోణాన్ని చాటుతోంది. ఉద్యోగ సంబంధాన్ని మించి కుటుంబ బంధంతో ముందుకు వచ్చిన 2014 బ్యాచ్ ఎస్సైల నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

## దేశ భవిష్యత్ కు యువత కీలకం

**పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సర్ కార్యక్రమం పై బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నేలకొండపల్లి శక్తికెంద్ర ఇంచార్జ్ ల ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ శక్తికెంద్ర ఇంచార్జ్ లు తమ బూతులలో బూత్ అధ్యక్షులు బియల్ఏ 2లతో సమన్వయం చేసుకొని ఆయా గ్రామాల్లో ఓటర్ వివరాలు సర్ ప్రక్రియపై స్థానికం గా ఉండి మండల పార్టీకి ఎప్పటికప్పుడు నివేదిక అందచేయ్యాలని పిలుపునిచ్చారు అదేవిదంగా స్థానిక సమస్యలు గుర్తించాలని, వాటి పరిష్కార మార్గం చూపాలని అన్నారు, దేశ భవిష్యత్ కు యువత కీలకం అని అన్నారు,ఓటు లేని 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి కొత్త ఓటు నమోదు అయ్యేలా కృషి చెయ్యాలని అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ మండల నాయకులు నున్నా వెంకయ్య పురాణం దివాకర్ సూరేపల్లి జ్ఞానరత్నం,సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఉంటే ఉద్యోగాలు ఉంటాయి

**10 ఏళ్లు యువతను మోసం చేసిన బీఆర్ఎస్ : వల్లపు సుభాన్ యాదవ్**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కేటీఆర్ సభ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని అబద్దాలు చెబుతూ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించిన మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్. 2014 నుండి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 40 వేలు తక్కువ ఇచ్చారని, టిఎస్పిఎస్ పేపర్ లీక్, గ్రూప్-1 పరీక్ష 14 ఏళ్లు పెండింగ్లతో లక్షల మంది యువత జీవితాలతో ఆడుకున్నారని, 2018 నుండి 2023 వరకు దాదాపు రిక్రూట్మెంట్ బంద్ చేశారు, నిరుద్యోగ యువత ఆశోక్ నగర్ లో ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోలేదు, కాంగ్రెస్ 1.5 ఏళ్ల రికార్డు – డిసెంబర్ 2023 నుండి 2025 వరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చింది. ఒకే ఏడాదిలో 53,310 ఉద్యోగాలు భర్తీ చేసాం, 70,000 ఉద్యోగాలు ఇచ్చాం, 10 నెలల్లో 11,062 టీచర్ పోస్టులు భర్తీ, 16,067 కానిస్టేబుల్ పోస్టుల బ్యాక్లాగ్ క్లియర్ చేసాం, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాం. వార్షిక జాబ్ క్యాలెండర్ తీసుకొచ్చాం. యువత ముందుగానే ప్లాన్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చాం, వయసు సడలింపు ఇచ్చి దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేశాం, కేటీఆర్ కి యూత్ కాంగ్రెస్ 3 ప్రశ్నలు, 10 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి ఎందుకు 1.6 లక్షలకే ఆపేశారు, ఖ్యూరాజ పేపర్ లీక్ చేసి యువత భవిష్యత్తుతో ఎందుకు ఆడుకున్నారు, ఇప్పుడు కాంగ్రెస్ 70 వేల ఉద్యోగాలు ఇస్తుంటే ఎందుకు ఓర్చుకోలేకపోతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం యువ తెలంగాణ కోసం పని చేస్తోంది. ఇప్పటికే 31,798 కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చాం. రిక్రూట్మెంట్ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. బీఆర్ఎస్ వాళ్ల10 ఏళ్లు మోసం చేసి ఇప్పుడు డ్రామాలు చేస్తుంటే యూత్ కాంగ్రెస్ ఊరుకోదు. యువతను కన్ఫ్యూజ్ చేయడానికి బీఆర్ఎస్ చేసే ప్రయత్నాలు సఫలం కావు. కాంగ్రెస్ ఉంటే ఉద్యోగాలు ఉంటాయి ఇది రేవంత్ రెడ్డి గ్యారంటీ అని వల్లపు సుభాన్ యాదవ్ తెలిపారు.

## ఏఐబిఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అడ్వకేట్ ఉప్పలపెల్లి బాలు ని ఘన సన్మానం చేసిన

**స్వామి ఎంటర్ప్రైజెస్ వ్యవస్థాపకులు నలపరాజు పద్మ స్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన ఉప్పలపెల్లి బాలు ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబిఈ) లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా సర్వేలు గ్రామ పెద్దలు, యువకులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి ఎంటర్ప్రైజెస్ వ్యవస్థాపకులు నలపరాజు పద్మ స్వామి ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ, న్యాయవాదిగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలు సాధించిన విజయం అల్లందేవిచెర్వు గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఉప్పలపెల్లి బాలు మాట్లాడుతూ, తన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు, గురువులు, మిత్రులు మరియు తనను సన్మానించిన గ్రామ పెద్దలు, యువకులందరికీ



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి న్యాయపరమైన సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంకణాల గూడెం గ్రామ సర్పంచ్ పాలెం వీరేశం, వార్డ్ నివేదన, బాలు టీవీ రిపోర్టర్ కుర్మతి రమేష్, సర్వేలు 1 వార్డ్ నెంబర్లు బోయ చందు, గోరటి శివశంకర్, దుబ్బాక భరత్, బోయ వంశీ తేజ, గ్రామ పెద్దలు, యువకులు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని బాలును అభినందించి, ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## దివంగత మహానేత జువ్వాడి చొక్కారావుకు ఘన నివాళి..!!

**కరీంనగర్లోని విగ్రహానికి పూలమాల వేసిన ప్రముఖులు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** దివంగత మహానేత, మాజీ మంత్రి, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కరీంనగర్లోని జువ్వాడి చొక్కారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు జువ్వాడి చొక్కారావు ప్రజాసేవ, రాజకీయ జీవితం, సామాజిక అభివృద్ధికి చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన నిబద్ధత, ప్రజలతో మమేకమైన నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జువ్వాడి చొక్కారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మతీన్ ఖాన్ మాట్లాడుతూ, జువ్వాడి చొక్కారావు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చండూరులో అన్ని కులాల పెద్దల సమావేశం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆదివారం రోజున చండూరు మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్ నందు చండూరు మున్సిపాలిటీకి చెందిన అన్ని కులముల పెద్దమనుషులు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశమై క్రింది నిర్ణయాలను తీసుకోవడం జరిగినది. వారం రోజుల్లో చండూరు ప్రముఖుల నుండి చందాలు వసూలు చేసి స్వర్గపురి వాహనం తీసుకురావడం. బేదరి వాళ్లకు:- కట్టెలు, డీజిల్, టైర్లు, పాడెకట్టెలు, కాష్టం కార్యక్రమంలన్నిటికీ కలిపి 10,000/- రూపాయలను (లేదా) కట్టెలు, డీజిల్ లేకుండా కేవలం పాడెకట్టెలు, కాష్టం పనికి 5000/- రూపాయలు నిర్ణయించడం జరిగినది. చనిపోయిన వారి శరీరంపై ఎటువంటి సొమ్ములు ఉన్న బేదరి వాళ్లకి ఎటువంటి సంబంధం లేదు . వాటిని కుటుంబ సభ్యులకి ఇవ్వవలెను. కుమ్మరి వాళ్లకు:- చావు రోజు కుండ, అటిక,గురిగి కి 1000/- రూపాయలు మరియు దినాల రోజు 1,000/- రూపాయలు( పిండార లేకపోతే), 1500/- రూపాయలు (పిండార ఉంటే ). మంగలి వాళ్లకు:- 1,116/- రూపాయలు ఎక్స్ట్రా గుండు చేయించుకునే వారు ఉన్నట్లయితే ఒక గుండుకు 200/- రూపాయలు, 10 మంది కన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒక గుండుకు 100/- రూపాయలు. డబ్బులు మాదిగ వారికి:- ఒక డబ్బుకు 1000/- రూపాయలు. కాటుక పాపలు 2000/- రూపాయలు. గంగిరెద్దుల వారికి 2000/- రూపాయలు. పురోహితులు:- వారు కార్యక్రమాలకు 2000/- రూపాయలు, ఇంటి కార్యక్రమాలకు 2000/- రూపాయలు. చాకలి వారికి: చావునాడు 2000/- రూపాయలు, మూడు రోజుల కార్యక్రమమునకు 2000/- రూపాయలు, దినాలకు 2000-/ రూపాయలు, పిండారకు 1000/- రూపాయలు. బ్యాండ్ వారికి : ఐదుగురు సభ్యులు ఉన్నట్లయితే 3000/- రూపాయలు. కొజ్జా వారికి 2000/- రూపాయలు (ఇతర కార్యక్రమాలకు కూడా). గోరి కట్టడం : ఉప్పరివాళ్లు మాత్రమే నిర్మించాలి. పై నిర్ణయాలను అన్ని కుల సంఘములు కలిసి తీసుకున్న నిర్ణయం గా గమనించగలరు. ఇట్టి నిర్ణయము మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానం చేయనైనది. స్వర్గపురి వాహనం కొనుగోలుకు ముందుకు వచ్చిన దాతలు స్వర్గపురి వాహనము కొనుగోలు చేయుటకు దాతలు ముందుకు వచ్చారు.ఇట్టి నూతన వాహనమునకు సుమారు పది లక్షల వరకు ఉంటుంది. కావున నేటి సమావేశంలో 4,32,000/- రూపాయలు దాతలు రాయటం జరిగింది. మిగతా డబ్బులు అన్ని కుల సంఘములు మరియు చండూరు మున్సిపాలిటీ ప్రముఖులు ముందుకు వచ్చి చందాలు రాసి ఈ వారంలో ఇచ్చి వాహనమును తీసుకురావటానికి సహకరించగలరని కోరుతున్నారు. ఈరోజు చందా రాసిన వారు 1,00,000/- రూపాయలు తేలుకుంట్ల చంద్రశేఖర్ గారు. 1,00,000/-రూపాయలు కోడి బ్రదర్స్. 50,000/-రూపాయలు తేలుకుంట్ల జానయ్య గారు. 25,000/- రూపాయలు కలిమికొండ జనార్ధన్ గారు. 25,0000/- రూపాయలు పున్న ధర్మేందర్ గారు. 21, 000/- రూపాయలు భూతరాజు దశరథ గారు. 21,000 సామ సుజాత యాదవ రెడ్డి గారు. 20,000/- రూపాయలు గార్లపాటి వెంకన్న గారు, 20,000/- రూపాయలు అల్లంపల్లి వెంకన్న గారు. 10,000/- రూపాయలు నెల్లూరు శ్రీనివాసులు గారు, 10,000/- రూపాయలు ఎరుకల వెంకటేశం గారు. 10,000/- రూపాయలు పన్నాల లింగయ్య గారు,10,000/- రూపాయలు దోటి యాదయ్య గారు, 10,000/- రూపాయలు సంకోజు బ్రహ్మం గారు రాయడం జరిగింది. ఇంకా ప్రకటించాలనుకొనేవారు 9440481414 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరు. ఇట్లు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ ఒ పాలకవర్గం మరియు అన్ని కుల సంఘముల పెద్దలు.

